నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com | ఎడిటర్ : చింతల రామకృష్ణ | సంపుటి: 4 | సంచిక: 294 | మంగళవారం,17 మార్చ్ 2026 | పేజీలు - 8 | వెల : 3/-

వాస్తవ తెలంగాణ

విలేఖరులు కావలెను

call:8499902860

## బాధ్యతలు స్వీకరించిన వైద్యురాలు కవితారెడ్డి..

నిజామాబాద్ **వాస్తవ తెలంగాణ :** ఇండియన్ ఇన్ స్టిట్యూ ట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యా మిలీ వెల్ఫేర్ గవర్నింగ్ కౌన్సిల్ చైర్మెన్ గా నిజా మాబాదు నగరానికి చెందిన ప్రముఖ వైద్యురాలు కవితారెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. హైదరాబాదులోని ఆరోగ్య కుటుంబ సంక్షేమ సంస్థ కార్యాలయంలో డాక్టర్ కవితారెడ్డి చైర్మెన్ గా పదవీ బాధ్యతలు చేప ట్టారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ సలహా దారులు, బోధన్ ఎమ్మె ల్యే పి.సుదర్శన్ రెడ్డి, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ అతి థులుగా హాజర య్యా రు. ఈ సందర్భంగా డాక్టర్ కవితారెడ్డి మా ట్లాడుతూ తనను ఇండియన్ ఇన్ స్టిట్యూ ట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ గవర్నింగ్ కౌన్సిల్ చైర్మెన్ గా నియమిం చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సిం హాతో పాటు అందుకు కృషి చేసిన పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదా రులు సుదర్శన్ రెడ్డి, నిజామాబాద్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు తెలుపుతు న్నానన్నారు. ప్రజారోగ్య పరిరక్షణకు తన వంతు కృషి చేస్తానని ఆమె చెప్పారు. ప్రభు త్వ ఆసుపత్రుల్లో మెరు గైన వైద్యం అందే లా కార్యాచరణ రూపొం దించి ముందుకు సాగు తానన్నారు.హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ ఇన్‌స్టిట్యూట్ ను మరిం త అభివృద్ధి చేస్తానని డాక్టర్ కవితారెడ్డి పేర్కొన్నారు.ఈ సంద ర్భంగా మాజీ ఎమ్మె ల్యేలు ఆకుల లలిత, ఈరవత్రి అనిల్, ఉర్దూ అకాడమి చైర్మెన్ తాహెర్ బిన్ హందా న్,సహకార యూని యన్ చైర్మెన్ మోహన్ రెడ్డి,మాజీ మేయర్ దర్మపురి సంజయ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రాంభూపాల్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు బొబ్బిలి రామకృష్ణ, కాంగ్రెస్ నాయకులు రత్నాకర్,రామర్తి గోపి,భక్తవత్సలం,కాకతీయ సంస్థల చైర్మెన్ రజనీకాంత్,ఫుట్‌బాల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి పాల్గుణ, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి డాక్టర్ బొబ్బిలి నర్సయ్య తదితరులు డాక్టర్ కవితారెడ్డిని కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాం క్షలు తెలిపారు.



## దీదీకి ఝలక్

4

### బెంగాల్ సీఎస్, హోంశాఖ కార్యదర్శిపై వేటు

### ఎన్నికల డ్యూటీ నుంచి దూరంగా ఉంచాలని ఈసీ ఆదేశం

### నిరసిస్తూ రాజ్యసభలో తృణమూల్ సభ్యులు వాకౌట్

**వాస్తవ తెలంగాణ :**

పశ్చిమబెంగాల్ ఎన్నికలకు సంబంధించి ఈసీ సోమవారం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందిని చక్రవర్తిని ఆ బాధ్యతల నుంచి తొలగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఆ స్థానంలో దుష్యంత్ నరియాలను నియమించింది. మరోవైపు హోంశాఖ కార్యదర్శి జగదీశ్ ప్రసాద్ మీనాపైనా ఈసీ వేటు వేసింది. ఈ పదవిలో ఐఏఎస్ అధికారి సంఘమిత్ర ఘోష్‌ని నియమిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాసింది. ఎన్నికలు పూర్తయ్యేంతవరకు నందిని చక్రవర్తి, జగదీశ్ ప్రసాద్ మీనాకు ఎలాంటి పోలింగ్ సంబంధిత విధులు అప్పగించవద్దని పశ్చిమబెంగాల్ సర్కారును ఈసీ ఆదేశించింది. అసెంబ్లీ ఎన్నికలు ముగిసేవరకు ఎన్నికలకు సంబంధించిన ఎలాంటి విధుల్లో ఈ అధికారులు పాల్గొనకూడదని ఈసీ తను రాసిన లేఖలో పేర్కొన్నది.




అసెంబ్లీ ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించిన గవర్నర్ శివప్రతాప్ శుక్లా పాల్గొన్న సీఎం, ఉప ముఖ్యమంత్రి, అసెంబ్లీ స్పీకర్, మండలి ఛైర్మన్, మంత్రులు

# 2047 రైజింగ్

## అభివృద్ధికి రోడ్ మ్యాప్ సిద్ధం

తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం అయ్యాయి. గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించారు. తెలుగులో ప్రసంగాన్ని మొదలుపెట్టిన గవర్నర్.. తన ప్రసంగంలో కీలక అంశాలను ప్రస్తావించారు. ఏడాది కాలంగా అనేక సంస్కరణలు తీసుకొచ్చామని, అందరికీ అభివృద్ధి వైపు నడిపించే రోడ్ మ్యాప్ సిద్ధం చేసినట్టు పేర్కొన్నారు. 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దేలా లక్ష్యం పెట్టుకున్నట్టు తెలిపారు. ప్రతి పౌరుడిని భాగస్వామ్యం చేసేలా బడ్జెట్ ఉంది అని వివరించారు. జీహెచ్ఎంసీని మూడు కార్పొరేషన్లుగా విభజించామని వివరించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు విభజన చేశామన్నారు. హిల్ట్ పాలసీతో పరిశ్రమల భూముల బదలాయింపు చేశామన్నారు. ఓఆర్ఆర్ మాదిరిగా రీజినల్ రింగ్ రోడ్డు ఏర్పాటు చేస్తున్నట్లు తెలియజేశారు. అలాగే మూసీని 55 కిలోమీటర్ల మేరా పునరుజ్జీవం చేయాలని డిసైడ్ అయినట్టు తెలిపారు. మూసీలోకి మురికి నీరు కలవకుండా చూస్తామన్నారు. అందుకోసం 39 ఎస్టీపీలు నిర్మాణం చేస్తున్నట్లు చెప్పుకొచ్చారు. తొలి దశలో హిమాయత్ సాగర్ నుంచి గాంధీ సరోవర్ వరకు అభివృద్ధి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రపంచానికి దిక్సూచిగా తెలంగాణ మారుతోందన్నారు.

**వాస్తవ తెలంగాణ :**

- మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ సాధిద్దాం
- మూడు కార్పొరేషన్లుగా జీహెచ్ఎంసీ విభజన
- ప్రజలకు మెరుగైన సేవలు అందేలా చర్యలు
- హిల్ట్ పాలసీతో పరిశ్రమల భూముల బదలాయింపు
- ఓఆర్ఆర్ మాదిరిగా రీజనల్ రింగ్‌రోడ్డు ఏర్పాటు
- 55 కిలోమీటర్ల మేర మూసీ పునరుజ్జీవం
- తొలి దశలో హిమాయత్ సాగర్ నుంచి గాంధీ సరోవర్ దాకా పనులు
- కోర్, ప్యూర్, రేర్‌గా తెలంగాణ విభజన
- ప్రజలకు మరింత భద్రత కల్పించేలా పోలీసు వ్యవస్థ
- బుల్లెట్ ట్రైన్లకు కేంద్రంగా మారనున్న శంషాబాద్
- గ్లోబల్ సమ్మిట్‌లో పెద్ద ఎత్తున పెట్టుబడుల రాక
- తెలుగులో ప్రసంగించిన గవర్నర్ శివప్రతాప్ శుక్లా

5



### బడ్జెట్ భేటీ షురూ

- 20న రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టే అవకాశం
- ఉభయసభలను ఉద్దేశించి ప్రసంగించిన గవర్నర్ శుక్లా
- అసెంబ్లీ ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ
- పాల్గొన్న సీఎం, ఉపముఖ్యమంత్రి, మంత్రులు, అధికారులు

5

### రైతులకు వెన్నుపోటు.. రాహుల్‌కు వెయ్యి కోట్లా

#### అసెంబ్లీలో నిలదీస్తామన్న కేటీఆర్

- కాంగ్రెస్ పాలనలో ఎండిపోతున్న పంటలు
- వంద రోజుల్లో ఆరుగ్యారెంటీల అమలు ఏదీ
- రెండు లక్షల మందికి ఉద్యోగాలేవీ
- మహిళలకు ఇస్తామన్న 2500 ఏవీ?
- ఇచ్చిన అన్ని హామీలకు మంగళం పాడిన రేవంత్ సర్కార్
- మోసపూరిత విధానంపై అసెంబ్లీలో నిలదీస్తామన్న కేటీఆర్
- గన్‌పార్క్ వద్ద అమరవీరుల స్థూపానికి బీఆర్ఎస్ నివాళి

4



## మోడీ సొంత నియోజకవర్గంలోనే సంక్షోభం : ఎం.ఎ. బేబి



తిరువనంతపురం**వాస్తవ తెలంగాణ :** ప్రధాని మోడీ సొంత పార్లమెంటరీ నియోజకవ ర్గంలోనే గ్యాస్ సంక్షోభంతో ఉచిత ఆహార కేంద్రాన్ని మూసివేశారని సిపిఐ(యం) ప్రధాన కార్యదర్శి ఎం.ఎ.బేబి పేర్కొన్నారు. గ్యాస్ సంక్షోభాన్ని పరిష్కరించడంలో మోడీ ప్రభుత్వం వైఫల్యమైందని మండిపడ్డారు. వ్యర్థమైన మాటలు, ఎఐ సాంకేతికతతో వాస్తవాలను మరుగుపరచలేరని, ప్రజలకు ఉపశమనం కావాలని, వాక్చాతుర్యం కాదని అన్నారు. సంక్షోభం కారణంగా ప్రధాని మోడీ పార్లమెంట్ నియోజకవర్గంలోని ప్రముఖ అన్నపూర్ణ టెంపుల్‌లోని 'అన్నక్షేత్రం ' మొట్టమొదటిసారి మూతపడిందని అన్నారు. ఆదివారం నిర్వహించిన 'జన ఆక్రోశ్ జాతా'లో పాల్గొనేందుకు వారణాసిలో రావడంతో ఈ సమాచారం తెలిసిందని అన్నారు. దశాబ్దాలుగా వేలాది మందికి ఆహారాన్ని అందిస్తున్న ఆలయ ఉచిత ఆహార వసతి గ్యాస్ సిలిండర్ల కొరత కారణంగా మొట్టమొదటిసారి మూసివేయబడిందని ఆయన ఎక్స్‌లో పేర్కొన్నారు. స్థానిక వార్తాపత్రికలో ఈ వార్త ప్రచురితమైన క్లిప్‌ను కూడా పోస్ట్‌తో పంచుకున్నారు. కేంద్రంలోని మోడీ, యుపిలోని యోగి ప్రభుత్వాల వైఫల్యానికి ఈ పరిస్థితి అద్దం పడుతోందని అన్నారు. ప్రధాని సొంత పార్లమెంటరీ నియోజకవర్గంలోనే వంటశాలలను మూసివేయడం దేశంలోని అనేక ప్రాంతాలను ప్రభావితం చేస్తున్న వంటగ్యాస్ సంక్షోభ తీవ్రతను హైలెట్ చేస్తోందని అన్నారు. ప్రజల సమస్యకు పరిష్కారం కావాలని, వాక్చాతుర్యం కాదు అని ఆయన పేర్కొన్నారు. గ్యాస్ కొరతను పరిష్కరించాలని, కార్యాలయాలు, గృహాలకు నిరంతరం ఎల్‌పిజి సిలిండర్లను సరఫరా చేసేలా ఆదేశాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు.

## త్యాగరాయ గానసభలో ఘనంగా సత్కారం..

- ఉగాది పురస్కారాలకు శంకర నారాయణ, నీలా విజయబాబు ఎంపిక
- పురస్కారాలు ప్రదానం చేసిన మధుసూదనాచారి
- త్యాగరాయ గానసభలో ఘనంగా కార్యక్రమం
- పాత్రికేయుడిగా, హాస్యబ్రహ్మగా శంకర నారాయణ సేవలు
- ఆధ్యాత్మిక వేత్తగా, దాతగా నీలా విజయబాబు సేవలు
- త్యాగరాయ గానసభ తనకు దేవాలయం లాంటిదని శంకర నారాయణ వ్యాఖ్య
- కార్యక్రమంలో పాల్గొన్న త్యాగరాయ గానసభ కార్యవర్గ సభ్యులు




**వాస్తవ తెలంగాణ :**పాత్రికేయుడిగా,, హాస్యబ్రహ్మగా శంకర నారాయణ సుప్రసిద్ధులని, ఆదర్శ ప్రాయులని, అలాగే ఆధ్యాత్మిక వేత్తగా, దాతగా నీలా విజయ బాబు సుపరిచితులని, వారు ఉగాది పురస్కారాలకు అర్హులని విధానమండలి ప్రతిపక్షనాయకుడు సిరికొండ మధుసూదనాచారి ప్రశంసించారు. శంకర నారాయణకు, నీలా విజయబాబులకు త్యాగరాయ గాన సభ తెలంగాణ సాంస్కృతిక శాఖ సౌజన్యంతో త్యాగరాయ గానసభ కళా సుబ్బారావు కళా వేదికలో పరాభవ సంవత్సర ఉగాది పురస్కారాలను మధు సూదనాచారి ప్రదానం చేశారు. త్యాగరాయ గానసభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. త్యాగరాయ గాన సభ కళాకారుడిగా తనకు పునర్జన్మ నిచ్చిందని, ఇది తనకు దేవాలయం లాంటిదని శంకర నారాయణ అన్నారు. త్యాగరాయ గాన సభ కార్యవర్గ సభ్యుడు బండి శ్రీనివాస్ పురస్కార గ్రహీతలను అభినందించగా, త్యాగరాయ గాన సభ సంయుక్త కార్యదర్శి తాళ్ళపల్లి చక్రపాణి వందన సమర్పణ చేశారు.

# పెద్దమ్మ గూడెం మల్లన్న జాతరలో పాల్గొన్న సిజిఆర్



**జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్:** జిన్నారం మున్సిపల్ పరిధిలోని పెద్దమ్మ గూడెం గ్రామంలో నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ మల్లికార్జున స్వామి జాతర మహోత్సవంలో సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్, బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన ఆయన స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మల్లన్న స్వామివారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, గ్రామం అభివృద్ధి చెందాలని కోరుకున్నారు.

జాతర సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జిన్నారం వెంకటేష్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు రాజేష్,నాగరాజు యాదవ్,బోజి రెడ్డి, సత్యనారాయణ సదానంద రెడ్డి,శ్రీధర్ గౌడ్, సూర్యనారాయణ, జయపాల్ రెడ్డి,మంద రమేష్, శ్రీనివాస్ గౌడ్, భ్రమేందర్ గౌడ్,వెంకటేష్,మల్లేష్, యాదయ్య, మల్లేష్, సందీప్, రాజు, భాస్కర్, సంతోష్, లింగం, రాము, నిఖిల్ గౌడ్, విక్రమ్, మహేష్, కిషన్ స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

# సురేష్ సేవ సంస్థ అధ్యక్షులు ఘనంగా జన్మదిన వేడుకలు



**వాస్తసాతెలంగాణా డైలీ న్యూస్ /** సామజిక సేవకుడు డాక్టర్ నర్ల సురేష్ నీ సన్మానించిన నాయకులు అల్వాల్ సర్కిల్ మచ్చ బొల్లారంలోని సురేష్ సేవా సమితి వ్యవస్థాపక చైర్మన్ సామాజిక సేవలో గౌరవ డాక్టరేట్ గ్రహీత బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకుడు డాక్టర్ నర్ల సురేష్ జన్మదిన వేడుక వివిధ పార్టీల నాయకులు కలిసి ఘనంగా నిర్వహించారు గత 25 సంవత్సరముల నుండి నర్ల సురేష్ చేస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు మునుముందు ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు డాక్టర్ నర్ల సురేష్ మాట్లాడుతూ స్నేహాన్ని మించిన ఆస్తి లేదని స్నేహితులు అండగా ఉంటే అసంభవాన్ని కూడా సంభవం చేయొచ్చని ఉన్నత శిఖరాలు అవలీలగా అధిరోహించవచ్చని మన వయసు పెరిగిన కొద్దీ సమాజ శ్రేయస్సుకై మన బాధ్యతను పెంచుతూ ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో మధుసూదన్ రెడ్డి రామ్ అజయ్ రెడ్డి డప్పు రాజు జితేందర్ సంపత్ యాదవ్ శ్రీనివాస్ వెంకటేష్ విజయ్ డాక్టర్ రాములు దుర్గేష్ రవి పాల్గొన్నారు.

# మల్లాపూర్ లో పరమేశ్వర్ రెడ్డి చే రంజాన్ తోఫా పంపిణీ.. పాల్గొన్నా అనిల్ కుమార్, సాయి కిరణ్ గౌడ్




**కాప్ర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్ర మండలం మల్లాపూర్ లో పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా మల్లాపూర్ డివిజన్లోని ఎన్టీఆర్ నగర్ అలీ అబూ తాలిబ్ మజీద్ వద్ద ముస్లిం సోదరులకు రంజాన్ తూఫాను పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డితో కలిసి కాంగ్రెస్ నాయకులు నెమలి అనిల్ కుమార్, కప్పెరా సాయి కిరణ్ కుమార్ గౌడ్ పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ తూఫాను అందజేశారు.ఈ సందర్భంగా నెమలి అనిల్ కుమార్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ నెలలో సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఆనందంగా ఉందని తెలిపారు. అన్ని మతాల ప్రజలు పరస్పర గౌరవం, సౌభ్రాతృత్వంతో కలిసి ఉండడం సమాజానికి ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు.రంజాన్ పండుగ స్ఫూర్తి ప్రేమ, సేవ, సహనానికి ప్రతీక అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ధన్పాల్ రెడ్డి ,మల్లాపూర్ డివిజన్ మజీద్ కమిటీ అధ్యక్షులు ఎండి అనీఫ్, వసీం సాబ్, ఎండి కబీర్, ఎండి బాబా, ఎండి ముజాహిద్, ఎండి రహమతుల్లా,మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయి కిరణ్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి,ఎస్. వి కిట్టు, కోయగూర బాలరాజ్, దంతూరి రాజు గౌడ్, మక్తాల బాలరాజ్, టిల్లు ముదిరాజ్, జానీ, భాయ్ ముజిబ్, సురేష్, జయంత్, టిల్లు, సాయి, వినేష్ మరియు మసీద్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# నాగారం లో శ్రీనివాస బేకరీ ప్రారంభోత్సవం చేసినా మాజీ జెడ్పిటిసి ముప్పు రాంరెడ్డి..



**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఘట్కేసర్ సర్కిల్ నాగారం డివిజన్ మెయిన్ రోడ్లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీనివాస బేకరీ ప్రారంభోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కీసర మండలం కాంగ్రెస్ నాయకులు మాజీ జెడ్పిటిసి ముప్పు రామిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై బేకరీని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నతరహా వ్యాపారాలు అభివృద్ధి చెందడం ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అన్నారు. ప్రాంతీయంగా వ్యాపార రంగం అభివృద్ధి చెందడం ఆనందకరమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఘనపురం కొండల్ రెడ్డి, కందాడి యాదం రెడ్డి, మాదిరెడ్డి రాజిరెడ్డి, బుల్లబోయిన ప్రవీణ్ యాదవ్ తదితరులు పాల్గొని నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కాంగ్రెస్ శాసనసభాపక్ష సమావేశంలో పాల్గొన్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్



**వాస్తవ తెలంగాణా డైలీ న్యూస్ /**.అసెంబ్లీ సమావేశాల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు దిశానిర్దేశం చేయడానికి సోమవారం ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి అధ్యక్షతన శాసనమండలి కాన్ఫరెన్స్ హాల్ లో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ శాసనసభాపక్ష సమావేశంలో టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ శ్రీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క గార్లు, గౌరవ మంత్రులు, సహచర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ హామీల అమలుపై మండల అధికారికి బీజేపీ వినతి పత్రం..

**--- రాష్ట్ర ప్రజలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా మోసం చేసింది.. నాగారం బీజేపీ అధ్యక్షులు నాగరాజు యాదవ్.**

**--- తక్షణం 6 హామీలను అమలు చేయాలి. మాజీ చైర్మన్ చంద్రారెడ్డి..**



**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా నాగారం డివిజన్ నాగారం బీజేపీ పార్టీ అధ్యక్షుడు బీజేపీ నాగారం డివిజన్ అధ్యక్షులు కొండబోయిన నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చినా హామీల అమలు పై కీసర మండల డిప్యూటీ ఎంఆర్ఓ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసుకునే సమయంలో ప్రజలకు పలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన విషయం విదితమే అన్నారు. అయితే ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రజలకు ఇచ్చిన ఆరు హామీల అమలులో స్పష్టత లేకపోవడం వల్ల పేద మరియు మధ్యతరగతి ప్రజల్లో తీవ్ర నిరాశ నెలకొంది అన్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు హామీలను వెంటనే అమలు చేసే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని, ఈ విషయాన్ని సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఘనపురం శ్యాంసుందర్ శర్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి బుధవరం లక్ష్మీ, మాజీ ఎంపిటిసి తరుగోప్పల బలరాం, మాజీ కౌన్సిలర్ బిజ్జా శ్రీనివాస్ గౌడ్, మాజీ అధ్యక్షులు బుధవరం వేణుగోపాల్, సీనియర్ నాయకులు నక్క కిషోర్ గౌడ్, రవీందర్ రెడ్డి, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి పోతంశెట్టి వెంకటేశ్వర రావు, ఉపాధ్యక్షులు వల్లల శ్రీనివాస్ గౌడ్, ఎలసాని నాగరాజు యాదవ్, కార్యదర్శి సురేందర్ రెడ్డి, సూర్యశేఖర్ రెడ్డి, జూపల్లి నరేష్, ముద్రగణం శ్రీనివాస్ యాదవ్, సూర్వి రాజు గౌడ్, సంతోషి, సతీష్, మధు గౌడ్, వికాస్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో యువతకు ప్రాధాన్యత.. పరమేశ్వర్ రెడ్డి అద్వర్యం లో నాయకులు , యువత భారీగా చేరిక

## బొమ్మగోని చైతన్య గౌడ్ అనుచర గణంతో కాంగ్రెస్ లో చేరికా...



**ఉప్పల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా ఉప్పల్ నియోజకవర్గం చిలక నాగర్ లో కాంగ్రెస్ పార్టీలో యువతకు అన్ని రకాల పదవుల్లో అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్టుగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.చిలుకా నగర్ చెందిన యువ నాయకుడు బొమ్మగోని చైతన్య గౌడ్, తన అనుచరులతో కలిసి పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరందరికీ పరమేశ్వర్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు.సీఎం రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక ఉప్పల్ నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులు తీస్తుందన్నారు. నాడు ఎంపీగా, మన ప్రాంతం గురించి తెలిసిన వ్యక్తిగా వందలాది కోట్ల రూపాయల నిధులను మంజూరు చేస్తూ అభివృద్ధి పనులను చేయిస్తున్నట్లుగా గుర్తు చేశారు.కాంగ్రెస్ పార్టీకి గొప్ప చరిత్ర ఉందన్నారు. ఎంతో నిస్వార్థంతో ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేశారని పలువురి పేర్లు ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బొమ్మ గోని చైతన్య గౌడ్ మరియు వారి మద్దతుదారులు జె శరత్ బాబు జావిద్ పటేల్ హజార్ భాష కాశీం హరీష్ హేమంత్ సాజిద్ సందేశ్ జగదీష్ మోయిన్ పటేల్ చాంద్ మొబిన్ పఠాన్ అజయ్ రవి ప్రభు ఫిరోజ్ పాషా జె వెంకటేష్ మరియు ఇతరులు పెద్ద ఎత్తున ఈరోజు కాంగ్రెస్ పార్టీలోకి చేరటం జరిగినది. ఈ కార్యక్రమానికి చిలకనగర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు డివిజన్ అధ్యక్షులు రాజేష్ ముదిరాజ్,బజారు జగన్నాథ గౌడ్ కొంపల్లి బాలరాజు ముదిరాజ్ ,ఆకిటి ఆగం రెడ్డి ,లింగంపల్లి రామకృష్ణ,ఏ బ్లాక్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అమరేశ్వరి , మంచాల రఘు ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి మహేందర్ ముదిరాజ్ ,ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ పస్తం శ్రీరాములు మైనారిటీ అధ్యక్షులు మొయినుద్దీన్ నారోజు రాధాకృష్ణ అమర్ ఎడ్ల అంజయ్య గారు పస్తం శ్రవణ్ జహంగీర్,శోభా రెడ్డి జ్యోతి రంగమ్మ సత్యం సోను గౌడ్ దుర్గాప్రసాద్ రెబల్ భాస్కర్ బి ఎం.కిరణ్ సిజ్జు థామస్ అనూప్ సోనా కిరణ్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# వీరశైవ సమాజం సిద్దాపూర్ కాలనీకేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్నటువంటి కెల్ ఇండియా అస్మిత ఉష్ ఉమెన్స్ గోల్డ్ మెడల్ సాధించిన బైపాస్ నిర్మల్



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణం వీరశైవ సమాజం సిద్దాపూర్ కాలనీ శ్రీ కృష్ణ నగర్ కాలనీ వారి అధ్యక్షులు నందిగారి సంతోష్ కుమార్ కుమార్తె కుమారి నందిగారి సహస్ర కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్నటువంటి కేలో ఇండియా అస్మిత ఉష్ ఉమెన్స్ స్టేట్ లీగ్ 2025-26 కార్యక్రమం గోల్డ్ మెడల్ సాధించింది ఈ కార్యక్రమం బైంసా నిర్మల్ జిల్లాలో జరిగింది గోల్డ్ మెడల్స్ సాధించినకెసిఆర్ నందిగారి సహస్ర కి వారికి ప్రోత్సహించినటువంటి వాళ్ళ తల్లిదండ్రులకి మరియు కోచర్స్ కి అపర్ణ శివరాజ్ పాటిల్ సన్మానిచ్చి అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమం లోగ్రాండ్ మాస్టర్ సాజిద్ ముజీబ్ టెక్నికల్ అడ్వైజర్ మహమూద్ మహమ్మద్ షఫీ శ్రీనివాస్ చిన్న మాస్టర్ వీరశైవ సమాజం జిల్లా సలహాదారు అమ్మిశెట్టి జయప్రకాష్ వీర మహేందర్ అడ్వకేట్ జిల్లా ఉపాధ్యక్షులు టిఆర్ఎస్ జిల్లా నాయకులు సిహెచ్ సత్యనారాయణ భాస్కర్ మోహన్ సదాశివపేటపట్టణంలో పుర ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కీసర డివిజన్--1లో దోమల బెడద... నివారణ చర్యలు పై వినతి పత్రం అందించినా తుడం శ్రీనివాస్. మాజీ వర్డ్ సభ్యులు




**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** కీసర సర్కిల్ పరిధిలోని కీసర ఉమ్మడి గ్రామంతో పాటు అంకిరెడ్డిపల్లి, చీర్యాల, యాద్గర్‌పల్లి, తిమ్మాయిపల్లి, నర్సంపల్లి గ్రామాలలో తీవ్రంగా పెరిగిన దోమల సమస్యను వెంటనే అరికట్టాలని కీసర గ్రామ పంచాయతీ మాజీ వార్డు సభ్యులు తుడుం శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కీసర సర్కిల్--1 ప్రజల తరపున ఆయన డిప్యూటీ కమిషనర్ వసంత మేడంకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో గ్రామపంచాయతీ పాలనలో సర్పంచులు, సెక్రటరీలు ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఫాగింగ్ యంత్రాల ద్వారా ప్రతి వీధిలో దోమల నివారణ చర్యలు చేపట్టేవారని తెలిపారు. దీంతో దోమల సమస్యను కొంతవరకు నియంత్రణలో ఉంచగలిగామని పేర్కొన్నారు.అయితే ప్రస్తుతం ఈ గ్రామాలను గ్రేటర్ మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో విలీనం చేసిన తర్వాత దోమల నివారణ చర్యలు సరైన విధంగా చేపట్టడం లేదని ఆయన ఆరోపించారు. ఫాగింగ్ కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించకపోవడంతో దోమల సంఖ్య విపరీతంగా పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.దోమల కారణంగా చిన్నపిల్లలు, వృద్ధులు జ్వరాలు, వైరల్ వ్యాధులతో బాధపడుతున్నారని, ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని కీసర డివిజన్--1 పరిధిలో వెంటనే ఫాగింగ్ కార్యక్రమాలు చేపట్టి దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డిప్యూటీ కమిషనర్‌ను కోరారు.అదేవిధంగా కాలువలు, చెత్త నిల్వలు, నిల్వ నీటి ప్రాంతాలను శుభ్రపరిచి దోమల పెరుగుదలను నియంత్రించేందుకు మున్సిపల్ అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఎంఎంసి కీసర సర్కిల్ జవహర్ నగర్ లో ప్రభుత్వం ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ చేసినా జంగయ్య యాదవ్...



**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా గ్రేటర్ హైదరాబాద్ కీసర సర్కిల్ పరిధిలో ని జవహర్ నగర్ లో నైస్ గార్డెన్ లో ఈ బిల్లాల్ లో రాష్ట్ర ప్రభుత్వం తరఫున ముస్లిం సోదరులకు రంజాన్ "తోఫా" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడ్చల్--మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, హజ్ కమిటీ మెంబర్ మహమ్మద్ ముజీబ్రుద్దీన్ హాజరై ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ పర్వదినం శాంతి, సోదరభావం మరియు సేవాభావానికి ప్రతీక అని తెలిపారు. ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్, సీనియర్ నాయకులు, సదానంద్,శంకర్ గౌడ్,వేణు, సత్తిష్ గౌడ్, ఫారుక్, రాష్ట్ర నాయకురాలు అనంతలక్ష్మి,స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు,ముస్లిం మత పెద్దలు, మసీదు కమిటీ సభ్యులు మరియు ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భాగ్యరథి డిగ్రీ కాలేజ్‌లో ట్రాఫిక్ అవగాహన సదస్సు

## ముఖ్యఅతిథిగా ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వి. నర్సింహా రావు



**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు..,** చింతల్‌లోని భాగ్యరథి డిగ్రీ కాలేజ్‌లో విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలు మరియు రహదారి భద్రతపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వి. నర్సింహా రావు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన ట్రాఫిక్ నియమాలు, రహదారిపై పాటించాల్సిన జాగ్రత్తలు, నిర్లక్ష్య డ్రైవింగ్ వల్ల జరిగే ప్రమాదాల గురించి వివరించారు. మద్యం సేవించి వాహనం నడపడం, మొబైల్ ఫోన్‌లో మెసేజ్‌లు టైప్ చేస్తూ నడవడం లేదా డ్రైవింగ్ చేయడం, రోడ్డు దాటే సమయంలో జాగ్రత్తలు పాటించకపోవడం వలన జరిగే ప్రమాదాలు మరియు మరణాలపై వీడియోలు చూపించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే భారతీయ న్యాయ సంహిత లోని సెక్షన్ 105 గురించి కూడా వివరించి, చట్టాలను ఉల్లంఘించినట్లయితే ఎదురయ్యే శిక్షల గురించి విద్యార్థులకు తెలియజేశారు. ట్రాఫిక్ నియమాలు ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించాలి, అలా చేస్తేనే ప్రమాదాలను నివారించవచ్చని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నవీన్ రాజ్, డైరెక్టర్ నల్ల జై శంకర్ గౌడ్, బోధన మరియు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు. మొదటి సంవత్సరం, రెండో సంవత్సరం మరియు మూడో సంవత్సరం విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై ట్రాఫిక్ భద్రతపై అవగాహన పొందారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో రహదారి భద్రతపై బాధ్యతా భావాన్ని పెంపొందించేందుకు ఎంతో ఉపయోగకరంగా నిలిచింది.

# బడా బాబులఅండదండలతో నిబంధనలు పక్కనబెట్టి వైన్ షాపు ప్రజావాణిలో కాలనీ వాసుల ఆందోళన

## చర్యలు తీసుకోకపోతే వంటావార్పు తో నిరసనకు సిద్ధమని వెన్నెలగడ్డ కాలనీవాసులు హెచ్చరిక......

**కుత్బుల్లాపూర్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు....** నిబంధనలు పక్కనబెట్టి నివాస ప్రాంతంలో వైన్ షాపు ప్రారంభించారని ఆరోపిస్తూ వెన్నెలగడ్డ కాలనీ నివాసితులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్‌తో పాటు జోనల్ కమిషనర్‌కు కాలనీవాసులు ఫిర్యాదు చేశారు. మేరకు సుచిత్ర – కుత్బుల్లాపూర్ ప్రధాన రహదారిపై పార్కింగ్ సదుపాయం లేకుండానే వైన్ షాపు ఏర్పాటు చేసినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. వెన్నెలగడ్డ నివాస ప్రాంతంలో ఉన్న ఈ దుకాణానికి సమీపంలో పాఠశాలలు, ఆలయాలు ఉన్నాయని వారు తెలిపారు. ప్రతిపాదిత స్థలానికి సుమారు 100 మీటర్ల పరిధిలో ప్రైవేట్ పాఠశాల, ఆలయం ఉండగా, దాదాపు 150 మీటర్ల దూరంలో ప్రభుత్వ పాఠశాల కూడా ఉన్నట్లు కాలనీవాసులు పేర్కొన్నారు. ఇలాంటి ప్రాంతంలో మద్యం దుకాణం ఏర్పాటు చేయడం వల్ల కుటుంబాలు, విద్యార్థులపై ప్రతికూల ప్రభావం పడుతుందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా వాణిజ్య సముదాయం నిర్మాణానికి అవసరమైన మున్సిపల్ అనుమతులు, విద్యుత్ శాఖ క్లియరెన్స్, ట్రాఫిక్ శాఖ నుంచి పార్కింగ్‌కు సంబంధించిన నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ లేకుండానే షెడ్డు నిర్మాణం జరిగిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. అయినప్పటికీ ప్రస్తుతం ఆ వైన్ షాపు ప్రారంభమై మూడు రోజులు కావడంతో కాలనీలో ఆందోళన



మరింత పెరిగింది. సుచిత్ర నుంచి కుత్బుల్లాపూర్ వైపుకు వెళ్లే ప్రధాన రహదారి నిత్యం వాహన రద్దీతో కిక్కిరిసిపోతుంటుందని స్థానికులు చెబుతున్నారు. ఈ రోడ్డుపై పార్కింగ్ సదుపాయం లేకుండా వైన్ షాపు ఏర్పాటు చేయడం వల్ల ట్రాఫిక్ సమస్యలు మరింత పెరిగే అవకాశం ఉందని వారు పేర్కొన్నారు. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం సమయంలో పాఠశాల బస్సులు, సాధారణ వాహనాల రాకపోకలు అధికంగా ఉండటంతో ప్రమాదాల అవకాశమూ పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంపై ఇప్పటికే జిల్లా కలెక్టర్, కుత్బుల్లాపూర్ జోన్ మున్సిపల్ అధికారులు, ఎక్సైజ్ సూపరింటెండెంట్‌కు ఫిర్యాదులు చేసినట్లు కాలనీవాసులు తెలిపారు. అయినప్పటికీ తగిన చర్యలు తీసుకోకపో వడంతో ప్రజావాణిలో మళ్లీ వినతి పత్రం అందజేశామని చెప్పారు. అదేవిధంగా సోమ వారం జోనల్ కమిషనర్‌ను ప్రత్యక్షంగా కలిసి ఫిర్యాదు చేయగా, నూతనంగా ఏర్పాటు చేసిన వైన్ షాపు వద్దకు స్వయంగా వచ్చి పరిశీలి స్తానని రాతపూర్వకంగా హామీ ఇచ్చినట్లు వెన్నెలగడ్డ కాలనీ ప్రెసిడెంట్ అమన్ రాజేష్ తెలిపారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లా డుతూ, సమస్యపై అధికారులు చర్యలు తీసుకో కపోతే కాలనీలో నివసిస్తున్న సుమారు 80 కుటుంబాలు కలిసి సంబంధిత కార్యాలయం ఎదుట వంటావార్పు నిర్వహిస్తూ నిరసన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ప్రజల అభ్యంతరాలను పరిగణలోకి తీసుకుని వెంటనే వైన్ షాపును తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. వైన్ షాపు నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ కాలనీవాసులు ప్లకార్డులు పట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. సమస్యపై అధికారులు తక్షణమే స్పందించకపోతే న్యాయపో రాటానికి కూడా వెనుకాడబోమని స్థానికులు స్పష్టం చేశారు.

# మేడ్చల్ జిల్లా శ్రీ వాసవి ఆర్య వైశ్య సంఘం సుచిత్ర కొంపల్లి ఆవిష్కరణ మరియు నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకరాం హంస్ డ టాన్స్ కన్వెన్షన్, కొంపల్లి ..




**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...**అధ్యక్షుడు : చిట్టిమల శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి: తోట బిక్షపతి కోశాధికారి : వెంకటేశం కార్యనిర్వాహక ఉపాధ్యక్షుడు చీల రాము మరియు కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్త చేతుల మీదుగా జరిగింది కొంపల్లి హమ్ స్టన్ కన్వెన్షన్ లో జరిగిన ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథులు గా కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి వివేకానంద, బొగ్గారపు దయానంద ఎమ్మెల్సీ,వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత ,ఉప్పల శ్రీనివాస్ గుప్త,చీకోటి ప్రవీణ్ గుప్త లు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ ఆర్యవైశ్యులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని సంఘ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఆర్య వైశ్యులు రాజకీయంగా ఎదగాలని అన్నారు.. అనంతరం తెలుగు నూతన సంవత్సర పంచాంగాన్ని అతిథులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీఎం ఓ ఎస్ డి వేముల శ్రీనివాస్, అయిత రాములు, మీడియా సెల్ కన్వీనర్ సుదీర్ మంకాల, లింగా కృష్ణమూర్తి, ఈశ్వర్, నాగరాజు, సురేష్ బాబు,వంశీ తదితర కమిటీ సభ్యులు పాల్గొన్నారు అనంతరం పలు సేవ కార్యక్రమాలు నిర్వహించారు.

# ఘనంగా సన్మానించిన శ్రీవాసవి కన్యకా పరమేశ్వరీ ఆలయ కమిటీ



**సదాశివపేట వాస్తవ తెలంగాణ** సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో 26వ వార్డు కౌన్సిలర్ శివరాజ్ పటేల్ అపర్ణ ఘనంగా సన్మానించారు సమాజ సేవలో భాగంగా వారు చేస్తున్న సేవలను ప్రశంసిస్తూ ఆలయ కమిటీ సభ్యులు వారికి శాలువాతో సన్మానం చేశారు ప్రజల సమస్యలు పురస్కరానికి ఎల్లప్పుడూ ముందుండి సేవలు అందిస్తారని కొనియాడారు ముఖ్యంగా సదాశివపేట పట్టణంలోని అభివృద్ధి సామాజిక కార్యక్రమంలో వారి భాగ్యస్వామశీ అని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ మహిళలు సభ్యులు స్థానిక ప్రజాప్రతినిధులు భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# వెంకూ గుట్ట హేమాద్రి వెంకటేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణానికి తుడుం శ్రీనివాస్ 10,000/ రూపాయల విరాళం



**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా నాగారం డివిజన్ పరిధిలోని వెంకులోనిగుట్టలో ఉన్న హేమాద్రి శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయ పునఃనిర్మాణ పనులకు భక్తులు ముందుకు వచ్చి సహకరిస్తున్నారు. ఈ నేపథ్యంలో కీసర మాజీ వార్డు సభ్యులు తుడుం శ్రీనివాస్ దేవాలయ పునఃనిర్మాణం కోసం రూ.10,000 విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ కందాడి హనుమంత్ రెడ్డి దాతకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. స్వామివారి ఆశీస్సులు తుడుం శ్రీనివాస్ మరియు వారి కుటుంబ సభ్యులపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. వెంకులోనిగుట్టలో ఉన్న ఈ పురాతన దేవాలయానికి పరిసర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి స్వామివారిని దర్శించుకుంటున్నారని తెలిపారు. భక్తులకు మరింత సౌకర్యాలు కల్పించేందుకు ఆలయ అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు చెప్పారు. దేవాలయ పునఃనిర్మాణానికి భక్తులు, దాతలు ముందుకు వచ్చి సహకరించాలని దేవస్థాన ప్రతినిధులు కోరారు.

# ఎమ్మెల్యే జిఎంఆర్ మాతృమూర్తిని పరామర్శించిన మాజీ మంత్రి హరీష్ రావు..



**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:** గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో హైదరాబాద్ లోని అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి గారి మాతృమూర్తి శ్రీమతి గూడెం మాణెమ్మ గారిని సోమవారం ఉదయం రాష్ట్ర మాజీ మంత్రి, సిద్దిపేట శాసన సభ్యులు శ్రీ తన్నీరు హరీష్ రావు గారు పరామర్శించారు. చికిత్స వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. భగవంతుడి ఆశీస్సులతో త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. హరీష్ రావుతో పాటు దుబ్బాక ఎమ్మెల్యే శ్రీ కొత్త ప్రభాకర్ రెడ్డి గారు , నర్సాపూర్ ఎమ్మెల్యే శ్రీమతి సునీత లక్ష్మారెడ్డి గారు పరామర్శించారు. ఎమ్మెల్యే జిఎంఆర్ తో పాటు వారి కుటుంబ సభ్యులకు ధైర్యంగా ఉండాలని సూచించారు.

# మల్లన్న స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ చల్లగా ఉండాలి

## ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి జానకంపేటలో ఘనంగా మల్లన్న జాతర



**అమీన్పూర్,వాస్తవ తెలంగాణ న్యూస్:** మల్లన్న స్వామి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. అమీన్పూర్ డివిజన్ పరిధిలోని జానకంపేట గ్రామంలో సోమవారం నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం, జాతర కార్యక్రమంలో ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యే జిఎంఆర్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మాజీ జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ సర్పంచ్ పాండు, స్థానిక నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# దిక్సూచి.. తెలంగాణ

## ప్రపంచానికి మార్గదర్శనం

- శ్రమించే తత్వంగల శాంతికాములు తెలంగాణ ప్రజలు
- ప్రతి ఒక్కరూ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి
- 2047 రైజింగ్ తెలంగాణ దిశగా అడుగులు
- తెలుగులో ప్రసంగం మొదలెట్టిన గవర్నర్ శుక్లా

- బడ్జెట్ భేటీ షురూ
- అసెంబ్లీ, కౌన్సిల్ సమావేశాలు ప్రారంభం
- 20న రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టే అవకాశం
- ఉభయసభలను ఉద్దేశించి ప్రసంగించిన గవర్నర్ శుక్లా
- అసెంబ్లీ ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ
- పాల్గొన్న సీఎం, ఉపముఖ్యమంత్రి, మంత్రులు, అధికారులు

**వాస్తవ తెలంగాణ :** తెలంగాణ శాసనసభ, శాసనమండలి బడ్జెట్ సమావేశాలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఉదయం 11.45 గంటలకు గవర్నర్ శివప్రతాప్ శుక్లా ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించారు. అనంతరం సభ మరుసటి రోజుకి వాయిదా పడింది. అనంతరం అసెంబ్లీ, కౌన్సిల్ సమావేశాల నిర్వహణపై వేర్వేరుగా బిజినెస్ అడ్వయిజరీ కమిటీ (BAC) భేటీ నిర్వహించారు. ఈ భేటీలో శాసనసభ, మండలి సమావేశాలను ఎన్ని రోజులపాటు నిర్వహించాలి? ఏయే అంశాలను సభలో చర్చించాలి? అనే అంశాలపై నిర్ణయం తీసుకున్నారు. కాగా, సభలో ఈ నెల 17, 18 తేదీల్లో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరుగుతుంది. 19న ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఉభయసభలకు సెలవు ఉంటుంది. ఈ నెల 20న అసెంబ్లీలో ఉపముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క, శాసనమండలిలో శాసనసభా వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెడతారు. 21న రంజాన్, 22న ఆదివారం సందర్భంగా ఉభయ సభలకు విరామం ఉంటుంది. 23 నుంచి అసెంబ్లీ, మండలి సమావేశాల్లో వివిధ శాఖల పద్దులపై చర్చిస్తారు.




### తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ..

జీహెచ్ఎంసీ చట్టసవరణ, వైద్యవిధాన పరిషత్‌ను డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్‌గా మార్పు చేస్తూ చట్ట సవరణ, గిగ్ వర్కర్స్ సంక్షేమం.. తదితర బిల్లులను ఈ సమావేశాల్లో ప్రవేశ పెట్టే అవకాశం ఉంది. మూసీ పునరుజ్జీవంపై అసెంబ్లీలో చర్చించనున్నట్లు తెలుస్తోంది. ఈ నెలాఖరు వరకు సమావేశాలు కొనసాగే అవకాశాలున్నాయి. అసెంబ్లీ ఆవరణలో సోమవారం ఉదయం 11.27 గంటలకు గవర్నర్ శివప్రతాప్ శుక్లా తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### శ్రమించే తత్వంగల శాంతికాముకులు..

అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ శివప్రతాప్ శుక్లా ప్రసంగించారు. తెలుగులో ప్రసంగం మొదలు పెట్టిన గవర్నర్.. శ్రమించే తత్వం గల శాంతికాముక తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.



సమావేశాల్లో ఆరు గ్యారెంటీలు, గోదావరి నదీ జలాల వివాదం, మూసీ సుందరీకరణ, గాంధీ సరోవర్ ప్రాజెక్టు తదితర అంశాలపై చర్చకు పట్టుబట్టేందుకు ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్ సిద్ధమవుతున్నది. అయితే, సాధ్యమైనంత తొందరగా అసెంబ్లీ సమావేశాలను ముగించాలన్న ఆలోచనతో అధికార పక్షం కాంగ్రెస్ ఉన్నట్టు తెలుస్తున్నది. గరిష్ఠంగా 10 పని దినాల్లోనే సభను ముగించాలని అధికార పక్షం నిర్ణయించినట్టు తెలిసింది. ఇందులోనే గవర్నర్ ప్రసంగం, ధన్యవాద తీర్మానం, రాష్ట్ర వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం, ద్రవ్యవినిమయ బిల్లును ఆమోదించడం తదితర అంశాలను పూర్తిచేయాల్సి ఉంటుంది.

### కీలక బిల్లులు సభ ముందుకు..

ఈ నెల 20న అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టి, 29 లేదా 30వ తేదీల్లో ద్రవ్య వినిమయ బిల్లు పాస్ చేయించి, సభను వాయిదా వేసే విధంగా వ్యూహరచన చేసినట్టు తెలుస్తోంది. ఆరు గ్యారెంటీలు, రైతు భరోసా జాప్యం, సింగరేణి బొగ్గు గనుల అవినీతి, ఫిరాయింపు ఎమ్మెల్యేల విషయంలో స్పీకర్ తుది తీర్పు, మూసీ కూల్చివేతలు తదితర అంశాలపై సభలో బీఆర్ఎస్ నిలదీసే అవకాశం ఉన్నదని, 'సేవ్ తెలంగాణ' నినాదంతో బీఆర్ఎస్ సభ్యులు సభలోకి వచ్చే అవకాశం ఉన్నదని ప్రభుత్వానికి ఉప్పందటంతో ముఖ్యమంత్రి, మంత్రివర్గం అప్రమత్తమైనట్టు సమాచారం. మార్చి 30 వరకు సభను ముగించాలని నిర్ణయించినట్టు తెలుస్తోంది.



# వి బి జి రాంజీ చట్టాన్ని రద్దు చేయాలి

## సిఐటియు కార్మిక సంఘం జిల్లా నాయకులు మల్లేష్

**వాస్తవ తెలంగాణ :** నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మార్చి 16): కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన విబిజి రాంజీ చట్టాన్ని రద్దు చేయాలని సిఐటియు జిల్లా నాయకులు మల్లేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సోమవారం నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం బల్మూరు మండలంలోని మహాదేవపూర్ గ్రామంలో ఉపాధి పని చేస్తున్న కూలీల వద్దకు వ్యవసాయ కార్మిక సంఘం సిఐటియు కార్మిక సంఘం ఆధ్వర్యంలో సందర్శించి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విబి జీ రాంజీ చట్టాన్ని రద్దు చేయాలని మహాత్మా గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శంకర్ నాయక్ ఉపాధి కూలీలు తదితరులు ఉన్నారు.



- మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ సాధిద్దాం
- మూడు కార్పొరేషన్లుగా జీహెచ్ఎంసీ విభజన
- ప్రజలకు మెరుగైన సేవలు అందేలా చర్యలు
- హిల్ట్ పాలసీతో పరిశ్రమల భూముల బదలాయింపు
- ఓఆర్ఆర్ మాదిరిగా రీజనల్ రింగ్‌రోడ్డు ఏర్పాటు
- 55 కిలోమీటర్ల మేర మూసీ పునరుజ్జీవం
- తొలి దశలో హిమాయత్ సాగర్ నుంచి గాంధీ సరోవర్ దాకా పనులు
- కోర్, ఫ్యూర్, రేర్‌గా తెలంగాణ విభజన
- ప్రజలకు మరింత భద్రత కల్పించేలా పోలీసు వ్యవస్థ
- బుల్లెట్ ట్రైన్లకు కేంద్రంగా మారనున్న శంషాబాద్
- గ్లోబల్ సమ్మిట్‌లో పెద్ద ఎత్తున పెట్టుబడుల రాక
- తెలుగులో ప్రసంగించిన గవర్నర్ శివప్రతాప్ శుక్లా





# 2047 రైజింగ్

**అభివృద్ధికి రోడ్ మ్యాప్ సిద్ధం**

**వాస్తవ తెలంగాణ :** తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం అయ్యాయి. గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించారు. తెలుగులో ప్రసంగాన్ని మొదలుపెట్టిన గవర్నర్.. తన ప్రసంగంలో కీలక అంశాలను ప్రస్తావించారు. ఏడాది కాలంగా అనేక సంస్కరణలు తీసుకొచ్చామని, అందరికీ అభివృద్ధి వైపు నడిపించే డోర్ మ్యాప్ సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దేలా లక్ష్యం పెట్టుకున్నట్టు తెలిపారు. ప్రతి పౌరుడ్ని భాగస్వామ్యం చేసేలా బడ్జెట్ అని వివరించారు. జీహెచ్ఎంసీని మూడు కార్పొరేషన్లుగా విభజించామని వివరించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు విభజన చేశామన్నారు. హిల్ట్ పాలసీతో పరిశ్రమల భూముల బదలాయింపు చేశామన్నారు. ఓఆర్ఆర్ మాదిరిగా రీజినల్ రింగ్ రోడ్డు ఏర్పాటు చేస్తున్నట్లు తెలియజేశారు. అలాగే మూసీని 55 కిలోమీటర్ల మేరా పునరుజ్జీవం చేయాలని డిసైడ్ అయినట్టు తెలిపారు. మూసీలోకి మురికి నీరు కలవకుండా చూస్తామన్నారు. అందుకోసం 39 ఎస్టీపీలు నిర్మాణం చేస్తున్నట్లు చెప్పుకొచ్చారు. తొలి దశలో హిమాయత్ సాగర్ నుంచి గాంధీ సరోవర్ వరకు అభివృద్ధి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రపంచానికి దిక్సూచిగా తెలంగాణ మారుతోందన్నారు.



### ప్రజలకు భద్రత కల్పించేలా చర్యలు..

కోర్, ఫ్యూర్, రేర్ గా తెలంగాణను విభజించామన్నారు. ప్రజల భద్రత, రక్షణ కల్పించేలా నాలుగు కమిషనరేట్లు ఏర్పాటు చేశామన్నారు. ఓఆర్ఆర్‌ట్రిపుల్ ఆర్ఆర్ఆర్ కు అనుసంధానంగా రేడియల్ రోడ్లు నిర్మిస్తామన్నారు. ఫ్యూచర్ సిటీ నుంచి బందర్ పోర్టు వరకు గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వే నిర్మాణం జరగనున్నట్లు తెలిపారు. బుల్లెట్ ట్రైన్లకు శంషాబాద్ కేంద్రంగా మారబోతోందన్నారు. వరంగల్, ఆదిలాబాద్ ల్లో కొత్త ఎయిర్ పోర్టులు రాబోతున్నట్లు తెలిపారు. గ్లోబల్ సమ్మిట్ తో 5 లక్షల 72 వేల కోట్లు పెట్టుబడులు వచ్చాయన్నారు. విపక్షాల నిరసన మధ్య గవర్నర్ ప్రసంగం సాగింది.



### నల్ల బ్యాడ్జీలతో అసెంబ్లీలో బీఆర్ఎస్ సభ్యుల నిరసన


అసెంబ్లీ సమావేశాల ప్రారంభం సందర్భంగా ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ప్రసంగించారు. ఈ క్రమంలో శాసన సభలో నల్ల బ్యాడ్జీలు ధరించి, నిల్చొని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు నిరసన తెలిపారు. ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించడంపై కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎండగడుతూ ఆందోళన చేపట్టారు.

# బీజేపీ పార్టీ అద్వర్యం లో రాష్ట్ర బిజెపి పార్టీ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీని నిలదీయడం జరిగింది



**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...**మేడ్చల్ జిల్లా దమ్మాయిగూడ బీజేపీ పార్టీ అద్వర్యం లో రాష్ట్ర బిజెపి పార్టీ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీని నిలదీయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు మేనిఫెస్టో ప్రకారం 6 సాధ్యం కాని పథకాలు, 420 మోసపూరిత హామీలతో ప్రజలను మభ్యపెట్టి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏ ఒక్క హామీని అమలు చేయని అసమర్థ పాలన సాగిస్తున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వం గద్దె దిగాలని బీజేపీ పార్టీ నాయకులు అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ ఇచ్చినా 6 హామీలను నెరవేర్చి ప్రజల కు పథకాలను అందించాలని లేని పక్షం లో బీజేపీ పార్టీ అద్వర్యం లో భారీ ఎత్తున నిరసన కార్యక్రమలు చేపడతామని తెలిపారు. ప్రభుత్వ పథకాలు ప్రతి పేద మధ్య తరగతి ప్రజలకు అందించేవిధంగా కృషి చేయాలని కీసర మండల ఎమ్మార్వో కి వినతిపత్రం సమర్పించి, ఎమ్మార్వో ఆఫీస్ ఎదుట ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బోడ శ్రీనివాస్, జిల్లా నాయకులు సంపత్, లక్ష్మీ, సుజాత, సాహితి మహిళా మోర్చా అధ్యక్షురాలు ప్రశాంతి, మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి సువర్ణ, మరియు దమ్మైగూడ మండల్ బిజెపి ప్రధాన కార్యదర్శి తడక కృష్ణ , ఉపాధ్యక్షులు ధర్మకర్, కార్యనిర్వాక సభ్యుడు సాయి కృష్ణ చారి , సురేష్ మరియు బిజెపి కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# జోనల్ కమిషనర్ కి వినతి పత్రాన్ని అందజేసిన ఆకుల సతీష్ సభ్యులు..,



**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...** మేడ్చల్ గ్రామంలోని పెద్ద చెరువు పరిధిలో శ్రేయస్ కన్స్ట్రక్షన్ సంస్థ ఎఫ్‌టిఎల్ (ఖీూ) / బఫర్ జోన్‌ను ఆక్రమించి కాంపౌండ్ వాల్, షెడ్లు మరియు కొన్ని విల్లాల నిర్మాణం చేపడుతున్నట్లు స్థానికులు ఆరోపించారు. ఈ విషయంపై ఇప్పటికే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయగా, నవంబర్ నెలలో జాయింట్ సర్వే నిర్వహించబడింది. ఆ సర్వే అనంతరం డిసెంబర్ నెలలో ఇరిగేషన్ శాఖ అధికారులు తమ నివేదికను సమర్పించినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో సోమవారం కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ పింకేష్ లలిత్ కుమార్ ని కలిసి శ్రేయస్ లైఫ్ ఫేసెస్‌పై తక్షణ చర్యలు తీసుకోవాలని ఒక ప్రతినిధి బృందం వినతి పత్రం సమర్పించింది.ఈ సందర్భంగా ఆకుల సతీష్ మరియు నల్ల జై శంకర్ గౌడ్ మాట్లాడుతూ, మేడ్చల్ జిల్లాకు చెందిన టీఆర్‌ఎస్ పార్టీకి చెందిన ఇద్దరు ఎమ్మెల్యేల సహకారంతో అక్రమ అనుమతులు పొందుతూ నిర్మాణాలు కొనసాగుతున్నాయని ఆరోపించారు. పెద్ద చెరువు ఎఫ్‌టిఎల్ మరియు బఫర్ జోన్‌లో జరుగుతున్న ఆక్రమణలను వెంటనే తొలగించి, చెరువు పరిరక్షణకు సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పులి బాలరాం, కృష్ణా రెడ్డి, మనీష్, తేజా తదితరులు పాల్గొన్నారు.

# కీసర సుభాష్ నగర్ కాలనీలో పట్టపగలే ఇల్లు చోరీ..



**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కీసర మండలంలోని సుభాష్ నగర్ కాలనీలో. దీశ్రీశీఎ అశీ.26/10 మరియు 26/11 నివాసం ఉంటున్న ఆర్ వెంకట్ రెడ్డి ఔ/శీ శిరీష ఇంట్లో పట్టపగలే చోరీ జరిగిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. గుర్తుతెలియని దొంగలు ఇంట్లో ఎవరూ లేని సమయంలో తలుపులు పగులగొట్టి లోపలికి ప్రవేశించి సుమారు 3 తులాల బంగారం మరియు ఒక ఫోన్ మొబైల్ ఫోన్ను అపహరించుకున్నారు.ఇంటివారు బయటకు వెళ్లి తిరిగి వచ్చేసరికి ఇంటి తలుపులు తెరచి ఉండటం గమనించి లోపల పరిశీలించగా బంగారం, ఐఫోన్ కనిపించకపోవడంతో వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దొంగలను పట్టుకునేందుకు దర్యాప్తు ప్రారంభించారు.

# జవహర్ నాగార్ నూతన సిఐగా సైదులు బాధ్యతలు




**కాప్ర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్ర మండలం జవహర్ నాగర్ పోలీస్ స్టేషన్ నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ గా సైదులు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఆయన మాట్లాడుతూ, శాంతిభద్రతల పరిరక్షణకు తాను అవిశ్రాంతంగా కృషి చేస్తానని చెప్పారు. నేరాలను నియంత్రించడంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తామని, సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు పోలీసులకు సహకరించి శాంతియుత వాతావరణానికి దోహదపడాలని ఆయన కోరారు.

# కీసర సర్కిల్ డి సి వసంత అద్వర్యం లో ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 కార్యక్రమం..




**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** కీసర సర్కిల్-01 పరిధిలోని ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమములో భాగముగా 11వ రోజు (16/03/2026) సర్కిల్ పరిధిలో గల పబ్లిక్ టాయిలెట్స్ శుభ్రం చేయుట జరిగినది అని డి సి వసంత తెలిపారు.

# ప్రణీత్ అంటిలియా లో జరిగిన కూల్చివేత్తలు అన్యాయం సిపిఐ కంట్రోల్ కమిషన్ చైర్మన్ నారాయణ



**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...**కోర్ట్ లో స్టే ఉన్నప్పటికి గ్రీన్ బెల్ట్ లో ఉన్న ప్రాంతాల్లో ముందస్తు అనుమతి లేకుండా చర్యలు తీసుకునే అధికారం ఏ అధికారికి లేదని అలాంటిది నేడు హైడ్రా కూల్చివేయ్యడం చట్టానికి వ్యతిరేకంగా వ్యవహరించడమే సిపిఐ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ నారాయణ నేడు బాచుపల్లి లోని ప్రణీత్ అంటిలియా ను సందర్శించి హైడ్రా చర్యలను నిరసించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు హైడ్రా ఏర్పాటు ను సిపిఐ గా స్వాగతించమని చెరువులను,ప్రభుత్వ భూములను పరిరక్షించడానికి హైడ్రా ను ఏర్పాటు చేస్తే దానికి రంగనాధ్ అధికారిగా ఉంటే సంతోషించమని కానీ నేటి చర్య వల్ల వారికీ మద్దత్తు కోసం పునరాలోచించాల్సిన అవసరం ఉందని గతంలో కూడా కొన్ని అబండాలు వస్తే నమ్మలేదని కానీ నేడు నమ్మాల్సి వస్తుందని ఇప్పటికైన హైడ్రా చర్యలు తీసుకునేముందు ఆలోచించాల్సిన అవసరం ఉందని అన్నారు. హైడ్రా చర్యల వెనుక రాజకీయ ఒత్తిడిలు,,రియల్ ఎస్టేట్ ప్రభావం కూడా ఉన్నటు స్పష్టంగా కనిపిస్తుందని కాలనీ వాసులకు సిపిఐ పార్టీ అండగా ఉంటుందని భవిష్యత్తులో వారికీ ఎలాంటి నష్టం రాకుండా హైడ్రా చర్యలు ఉండాలని స్పష్టం చేశారు.మూసి సుందరికరణ,చెరువుల పరిరక్షణ మరియు అభివృద్ధి పనులలో మంచి పనులు జరుగుతున్నాయని ప్రజలు భావిస్తున్నారని ఇలాంటి చర్యల వల్ల నీసు హైడ్రా పై చెడు అభిప్రాయం ఏర్పడుతుందని కావున ఇలాంటి చర్య ల పై సిపిఐ గా ప్రతి కార్యక్రమం పై ద్రుష్టి పెట్టాల్సివస్తుందని ఏదో సహాయం చేస్తున్నామని చెప్పి రోడ్డు పేరిట గోడలు కూల్చివేయ్యడం అణగారికరమైన చర్య అని వెంటనే హైడ్రా కమీషనర్ చేసిన తప్పులకు క్షమాపణ లు చెప్పాలని అన్నారు.గత వారం రోజుల నుండి స్ట్రీట్ లైట్స్,డ్రైనేజీ లైన్,ఎలక్ట్రిక్ కేబుల్ ల డిస్టరబన్స్ వల్ల ఇప్పటికి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని నేటికైన వారి ఇబ్బందులు తీర్చాలని అన్నారు.కోర్ట్ లో సమస్యను త్వరిగతంగా పరిష్కరించుకోవాలని సమస్య పరిష్కారం కోసం సిపిఐ గా తోడ్పాటు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్,మండల కార్యదర్శి స్వామి,కాలనీ ప్రెసిడెంట్ రాజిరెడ్డి కార్యదర్శి వెంకట్ రమణ సిపిఐ బాచుపల్లి సహాయ కార్యదర్శి దస్తగిరి, కోశాధికారి సదానంద్, నాయకులు కృష్ణ,నర్సింహా రెడ్డి,సహదేవ రెడ్డి,శ్రీనివాస్ చారి,భీమేష్,కాలనీ వాసులు కవిత,మైత్రి కుమార్ వంశీ లతో పాటు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ 6 హామీలపై ఎంఆర్ఓ కి వినతి పత్రం అందించినా దమ్మాయిగూడ బీజేపీ పార్టీ



**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా దమ్మాయిగూడ బీజేపీ పార్టీ అద్వర్యం లో రాష్ట్ర బిజెపి పార్టీ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీని నిలదీయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు మేనిఫెస్టో ప్రకారం 6 సాధ్యం కాని పథకాలు, 420 మోసపూరిత హామీలతో ప్రజలను మభ్యపెట్టి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏ ఒక్క హామీని అమలు చేయని అసమర్థ పాలన సాగిస్తున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వం గద్దె దిగాలని బీజేపీ పార్టీ నాయకులు అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ ఇచ్చినా 6 హామీలను నెరవేర్చి ప్రజల కు పథకాలను అందించాలని లేని పక్షం లో బీజేపీ పార్టీ అద్వర్యం లో భారీ ఎత్తున నిరసన కార్యక్రమలు చేపడతామని తెలిపారు. ప్రభుత్వ పథకాలు ప్రతి పేద మధ్య తరగతి ప్రజలకు అందించేవిధంగా కృషి చేయాలని కీసర మండల ఎమ్మార్వో కి వినతిపత్రం సమర్పించి, ఎమ్మార్వో ఆఫీస్ ఎదుట ధర్నా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బోడ శ్రీనివాస్, జిల్లా నాయకులు సంపత్, లక్ష్మీ, సుజాత, సాహితి మహిళా మోర్చా అధ్యక్షురాలు ప్రశాంతి, మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి సువర్ణ, మరియు దమ్మైగూడ మండల్ బిజెపి ప్రధాన కార్యదర్శి తడక కృష్ణ , ఉపాధ్యక్షులు ధర్మకర్, కార్యనిర్వాక సభ్యుడు సాయి కృష్ణ చారి , సురేష్ మరియు బిజెపి కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# మాలజంగం కమ్యూనిటీ మహాసభ కార్యక్రమం



**వాస్తవ తెలంగాణ :** మార్చి 16,: కామారెడ్డి జిల్లాలోని కామారెడ్డి నుంచి 90 మంది వరకు సభకుబయలుదేరారు. 2026 సంవత్సరం 15వ తేదీన హైదరాబాద్‌లోని విశ్వేశ్వరయ్య భవన్‌లో నిర్వహించబడనున్న మాలజంగం కమ్యూనిటీ మహాసభ మన సమాజానికి ఎంతో ముఖ్యమైన చారిత్రాత్మకమైన కార్యక్రమం.ఈ మహాసభ సందర్భంగా మాలజంగం సంపాదకుల్లో ఒకరైన శ్రీ కోదాది పరమేశ్వర్ సమాజ ప్రజలకు ఇచ్చిన సందేశం నిజంగా ఎంతో ప్రేరణాత్మకంగా ఉంది. మహాసభను ఎందుకు నిర్వహిస్తున్నాం, సమాజ అభివృద్ధి కోసం మనం ఎలా ఐక్యంగా ముందుకు సాగాలి, మన సమాజ సమస్యలు అవసరాలను రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి ఎలా తీసుకెళ్లాలి అనే విషయాలను ఆయన ఎంతో స్పష్టంగా వివరించారు.ఈ మహాసభలో రాష్ట్ర మంత్రులు, గౌరవనీయులు, ప్రముఖులు, సమాజ నాయకులు ప్రతి జిల్లాలోని మాలజంగం కమ్యూనిటీ సభ్యులు పాల్గొనాలని ఇచ్చిన పిలుపు మన అందరికీ ఉత్తేజాన్ని కలిగించింది. అలాగే వివాహ పరిచయ వేదిక నిర్వహించడం ద్వారా యువతకు మంచి పరిచయాలు కల్పించడం, కుటుంబాల మధ్య అనుబంధాలను బలపరచడం వంటి గొప్ప లక్ష్యాలు కూడా ఉన్నాయి.ఈ కార్యక్రమానికి సంబంధించిన అన్ని విషయాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, మహాసభ యొక్క ప్రాముఖ్యతను తెలియజేసి, సమాజంలో అవగాహన పెంచేందుకు తెలంగాణ కెరటం బృందం ఎంతో నిబద్ధతతో పనిచేస్తోంది. మన మాలజంగం మహేశ్వరులలో ఐక్యత, చైతన్యం మరియు అభివృద్ధి భావనను పెంపొందించడంలో తెలంగాణ కెరటం త్రయం చేస్తున్న సేవలు అభినందనీయమైనవి.నిజాంబాద్ జిల్లా మాక్లూర్ మండలానికి చెందిన గాజరి సద్గురునాథ్ ఫ్లూట్ తో పాట పడటం జరిగింది.ఈ సందర్భంగా మా మాలజంగం కమ్యూనిటీ / సోదరత్వం తరపున తెలంగాణ కెరటం బృందానికి హృదయపూర్వక, ఆత్మీయ గాఢమైన శుభాకాంక్షలు కామారెడ్డి నుండి బయలుదేరి 90 మంది వచ్చారని తెలియజేస్తున్నాము.

# ప్రజావాణి ఫిర్యాదులను వేగవంతంగా పరిష్కరించాలి

**వాస్తవ తెలంగాణ :** నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మార్చి 16): ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన ఫిర్యాదులను వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జీవి శ్యాంప్రసాద్ లాల్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలో గల సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమాన్ని ఏవో చంద్రశేఖర్ తో కలిసి కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి అర్జీలు వినతులు స్వీకరించారు. అనంతరం ప్రజలు తమ సమస్యలను అధికారులు ముందు ఉంచగా వాటిని సంబంధిత శాఖలకు పంపించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా అదన కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలకు పరిష్కారం చూపే బాధ్యత అధికారులపై ఉ ఒదన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన 44 అర్జీలను అధికారులు సమగ్రంగా పరిశీలించి కొలతగతిన పరిష్కారం చూపేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇప్పటికీ పెండింగ్లో ఉన్న దరఖాస్తులను కూడా పరిశీలించి వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రజావాణి ద్వారా వచ్చిన కొత్త అర్జీలతో పాటు పెండింగ్లో ఉన్న అర్జీలను కూడా ఒక వారంలోపు పరిష్కరించేందుకు అన్ని శాఖల జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్ల స్థలాలకై ఖమ్మం జర్నలిస్టుల రిలే నిరాహార దీక్షలు

--- యూనియన్ల కతీతంగా హాజరై మద్దతు తెలిపిన సీనియర్ జర్నలిస్టులు
--- ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్
--- ఖమ్మం ప్రెస్ క్లబ్లో రిలే నిరాహార దీక్షలు ప్రారంభం




ఖమ్మం, మార్చి 16 **వాస్తవ తెలంగాణ** :జర్నలిస్టులకు వెంటనే ఇళ్ల స్థలాలు కేటాయించాలని ఖమ్మం జర్నలిస్టులు కొరకొప్పుల రాంబాబు, టిఎస్ చక్రవర్తి లు ప్రభుత్వాన్ని కోరారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాలకై ఖమ్మం ప్రెస్ క్లబ్లో సోమవారం రిలే నిరాహార దీక్షలు ఉదయం 10 గంటలకు ప్రారంభించి సాయంత్రం 5గంటకు ముగించారు. తిరిగి మంగళవారం ఉదయం 10 గంటలకు రిలే నిరాహారదీక్ష ప్రారంభం అవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు కొరకొప్పుల రాంబాబు, టిఎస్ చక్రవర్తి లు మాట్లాడుతూ.. ఖమ్మం జర్నలిస్టులకు కేటాయించబడిన 23.02 ఎకరాల భూమిని సొసైటీలో సభ్యత్వం కలిగిన 320 మంది జర్నలిస్టులకు 200 గజాల చొప్పున వెంటనే అప్పగించాలని డిమాండ్ చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో సోమవారం చేపట్టిన రిలే నిరాహార దీక్షకు పలువురు సీనియర్ జర్నలిస్టులు ప్రజా సంఘాల నాయకులు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ప్రజా సంక్షేమానికి పాటుపడే జర్నలిస్టులకు వెంటనే ఇళ్ల స్థలాలు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. జర్నలిస్టుల చేత లబ్ధి చేకూరే అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, మేధావులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగ, ఉపాధ్యాయ, విద్యార్థి, కార్మిక, మహిళా సంఘాలు, స్వచ్ఛంద సేవా సంస్థలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి జర్నలిస్టులకు మద్దతు పలకాలని పిలుపునిచ్చారు. ఇళ్ల స్థలాల కోసం భూధాన్ భూమి, వెలుగుమట్ల పేద ప్రజలు సాధించిన పోరాటంను జర్నలిస్టులు ఆదర్శంగా తీసుకొని పోరాటం చేయాలని కోరారు. సంఘీభావం తెలిపిన వారిలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు పాలకుర్తి కృష్ణ, పూలే అంబేద్కర్ యువజన సంఘం నాయకులు దామాల సత్యనారాయణ, ఉద్యమ కారుల ఆకాంక్ష వేదిక బట్టు రాజేందర్ నాయక్, డెస్క్ జర్నలిస్ట్ నాయకులు కేతిరెడ్డి అచ్చిరెడ్డి, సీనియర్ జర్నలిస్టులు కట్టెకోల చిన్న నర్సయ్య,వసుపులేటి సత్యనారాయణ, అమరవరపు కోటేశ్వరరావు, ఉపేందర్, భద్రయ్య, ఉత్కంఠం శ్రీనివాస్, బండి కుమార్, సామ్రాట్ గుప్త, పులి శ్రీనివాస్, ప్రభాకర్ రెడ్డి, కూరపాటి నరేష్, కిరా9 రమేష్, డాక్టర్ లింగయ్య, డాక్టర్ చిన్ని, మంద వెంకటేశ్వర్లు, పెంటి వెంకటేశ్వర్లు, నవాజీవన ప్రియా, బిక్షం, పాస్ట్ న్యూస్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి, మద్దతు ధర 2400 రూపాయలు కేటాయించాలి

సిపిఐ (ఎం) మండల కార్యదర్శి గుండ గాని మధుసూదన్



**వాస్తవ తెలంగాణ** :మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 16 మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం తానంచర్ల, మూలమర్రి తండ వాల్య తండా, కోట్యా తండా, గిరిపురం రాంపురం,చిల్లంచర్ల,మరిపెడ, గుండెపూడి,ఎల్లంపేట ఎడ్జెర్ల, పురుషోత్తమాయగూడెం, ధర్మారం, తండాలలో, వందల ఎకరాలలో, మొక్కజొన్న పంటను విస్తారంగా రైతులు వేయడం జరిగింది, అనీ సిపిఎం మండల కార్యదర్శి తెలియజేశారు, మొక్కజొన్న పంట దాదాపుగా కోతకు వచ్చిన సమయం అయ్యింది, కానీ రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడ కూడా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలూ ప్రారంభించలేదు, కొనుగోలు కేంద్రాలు లేక రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు, కేంద్ర ప్రభుత్వం ఈ సంవత్సరానికి మొక్కజొన్నకి మద్దతు ధర 2225 రూపాయలు కేటాయించినప్పటికీ, ఇవి రైతుకు ఏమాత్రం కూడా గిట్టుబాటు ధర సరిపోవడం లేదని తెలియజేశారు, ఒక ఎకరా కి మొక్కజొన్నకు పెట్టుబడి దాదాపు 28 వేల రూపాయలు ఖర్చు వస్తుందని చెప్పారు, మద్దతు ధర కనీసం 2400 రూపాయలు ఒక్క క్వింటాల్ కి ఇస్తే సవాబ్ గా ఉంటుందని తెలియజేశారు,

**దళారులను నియంత్రించలేకపోతున్న ప్రభుత్వం**

రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు మద్దతు ప్రకటించినప్పటికీ, అనేక ప్రాంతాల్లో ధలరులే ఎక్కువ ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతునాది, వీరు కొనుగోలు చేసిన ధాన్యాన్ని స్టోర్ చేసుకుని, అధిక ధర వచ్చినప్పుడు వీరు మార్కెట్ యార్డులలో,యాజమాన్యాలు అమ్ముకుంటునరాని ఆయన వాపోయారు, దీని ద్వారా రైతులూ తీవ్రంగా నష్టపోతున్నారని తెలియజేశారు, రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వం తక్షణమే వీరి మీద కఠిన చర్యలు తీసుకొని ప్రభుత్వమే ప్రతి గింజ కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు, నేను పక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్మించి మొక్కజొన్నను కొనుగోలు చేసే వరకు పోరాడుతామణి మరొకసారి హెచ్చరించారు,ఈ కార్యక్రమంలో పార్టీ ఆర్గనైజర్ కామ్రేడ్ బాణాల రాజన్న, రైతు సంఘం మండల నాయకులు నలబోలు లక్ష్మారెడ్డి, భూక్య బద్రు, భూక్య అనిల్, రైతులు భూక్య మౌనిక, భూక్య సుగుణ, గణేషు, రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో తహసీల్దార్ కు వినతి పత్రం

**వాస్తవ తెలంగాణ** : జగిత్యాల ప్రతినిధి, మార్చి 16 : బిజెపి రాష్ట్ర ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సోమవారం భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ శాఖ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం కోరుట్ల తహసీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ..రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు అనేక హామీలు ఇవ్వడం జరిగిందని, కానీ వాటిలో ఏ ఒక్క హామీ కూడా ఇప్పటివరకు పూర్తిగా అమలు కాలేదన్నారు. ముఖ్యంగా యువతకు జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి, వృద్ధాప్య, వితంతు, దివ్యాంగులకు పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి, పేదలకు గృహ నిర్మాణ పథకం, రైతులకు రైతు భరోసా, భూసమస్యల పరిష్కారం వంటి అనేక హామీలు ఇప్పటికీ అమలు కావడం లేదన్నారు. ప్రభుత్వం మీద నమ్మకం పెట్టుకొని ఓటు వేసిన ప్రజలు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర నిరాశ వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. రైతులు తీవ్రమైన ఆర్థిక సమస్యలను ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వ నిర్లక్ష్యంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతు భరోసా



సమయానికి అందకపోవడంతో రైతులు పెట్టుబడుల కోసం అప్పులపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడుతోందన్నారు. అలాగే వృద్ధాప్య, వితంతు, దివ్యాంగులకు ప్రభుత్వం అందించే ఆసరా పెన్షన్లు అర్హులైన లబ్ధిదారులకు అందడంలేదన్నారు. మండలంలో దరఖాస్తులు చేసుకున్న అనేక మంది వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలకు ఇప్పటికీ పెన్షన్లు మంజూరు కాలేదన్నారు. అర్హులైన అభ్యర్థులందరి దరఖాస్తులను వెంటనే ఆమోదించి వారికి పెన్షన్లు అందించాలని, ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని బిజెపి పార్టీ తరపున విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సుల్లో ప్రజలు దరఖాస్తులు సమర్పించినప్పటికీ వారి సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదన్నారు. ఆ దరఖాస్తులను తక్షణమే పరిష్కరించి ప్రజలకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కస్తూరి లక్ష్మీ నారాయణ, ప్రధాన కార్యదర్శులు ఎర్ర రాజేందర్, చెట్లపెల్లి సాగర్, ఉపాధ్యక్షులు మైదం సత్యనారాయణ, గిన్నెల శ్రీకాంత్, పోతుగంటి శ్రీనివాస్, ఇట్యల నవీన్, మచ్చ శేఖర్, తులసి కృష్ణ, బెక్కం అశోక్, బీజేవైఎం అధ్యక్షులు కలాల సాయిచందు, మర్రిపెల్లి నవీన్, నల్ల రాజాం, బాల్క ప్రేమ్ సాగర్, ఆడెపు ప్రణయ్ తదితర బీజేపీ, బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

# స్త్రీల సాధికారతకు స్వయం ఉపాధి మార్గం

--- రాష్ట్ర కాంగ్రెస్ యువ నాయకులు తుమ్మల యుగంధర్
--- ఖమ్మంలో మహిళలకు ఉచిత కుట్టు మిషన్లు, సర్టిఫికెట్లు పంపిణీ

ఖమ్మం, మార్చి 16 : **వాస్తవ తెలంగాణ** :స్త్రీలు సాధికారత సాధించి స్వయం ఉపాధితో తమ కాళ్ల మీద తాము నిలబడటం



సమాజానికి ఎంతో అవసరమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువ నాయకుడు, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు తనయుడు తుమ్మల యుగంధర్ అన్నారు. ఖమ్మం పట్టణంలోని యూపిహెచ్ కాలనీలో 'సెంటర్ ఫర్ డెవలప్మెంట్ యాక్షన్' (సిడిఏ) ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ఉచిత కుట్టు మిషన్లు, సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళలకు కుట్టు మిషన్లు అందజేసి సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. మహిళలు ఆర్థికంగా బలపడితే కుటుంబంతో పాటు సమాజం కూడా అభివృద్ధి చెందుతుందని అన్నారు. స్వయం ఉపాధి ద్వారా మహిళలు తమ జీవితాలను మరింత స్థిరంగా మార్చుకునే అవకాశాలు పెరుగుతాయని తెలిపారు.ఖమ్మం జిల్లాలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచనలతో నిరుపేద మహిళలకు కుట్టు మిషన్లు అందించి స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఆలోచన ఉందని తుమ్మల యుగంధర్ తెలిపారు. ఈ తరహా కార్యక్రమాలను సిడిఏ సంస్థ ముందుగా చేపట్టడం అభినందనీయమని నిర్వాహకులు సిడిఏ కార్యదర్శి రెవరెండ్ ఎనోష్ కుమార్ ను అభినందించారు. సమాజ సేవా కార్యక్రమాలు చేపడుతున్న సంస్థలకు తమ వంతు సహకారం అందించడానికి ఎల్లప్పుడు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. మహిళల అభివృద్ధి కోసం ఎటువంటి సహాయం కావాలన్నా తమవంతు సహకారం తప్పకుండా అందిస్తామని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. స్వయం ఉపాధి శిక్షణ పొందిన మహిళలు కుట్టు మిషన్ల సహాయంతో ఆర్థికంగా ఎదిగి తమ కుటుంబాలకు ఆదారం కావాలని ఆయన ఆకాంక్షించారు. ఇటువంటి కార్యక్రమాలు గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో మరింత విస్తరించాలని సూచించారు. శిక్షణ పొందిన మహిళలు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో సిడిఏ కార్యదర్శి ఎనోష్ కుమార్, క్రిస్టియన్ జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షులు తుంపాల కృష్ణమోహన్, టీఎన్జీవో గెజిటెడ్ ఖమ్మం టౌన్ అధ్యక్షులు ఇంజం కృష్ణార్జునరావు, కర్లకుంట దావీదు తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన ప్రతీ దరఖాస్తులకు సమాధానం ఇస్తూ వేగంగా సమస్య పరిష్కరించాలి

గూగుల్ మీట్ ద్వారా భూ సంబంధిత సమస్యల పరిష్కారానికి తహసిల్దార్ లకి ఆదేశం,
ప్రతి కార్యాలయంలో పెండింగ్ ఫైల్లు వెంటనే క్లియర్ చేయాలి, కార్యాలయ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి,జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్,



**వాస్తవ తెలంగాణ** : మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 16 మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, జిల్లాలోని అన్ని విభాగాల అధికారులతో కలిసి కలెక్టర్ ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు,ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ సమస్యల పరిష్కారం నిమిత్తం జిల్లా వ్యాప్తంగా ప్రజలు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి కచ్చితంగా సమాధానం ఇస్తూ తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు,ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పెండింగ్ ఫైళ్ళ పరిష్కారం, కార్యాలయాల పరిశుభ్రత తదితర అంశాలను కచ్చితంగా అమలుపరచాలని, పరిష్కరించిన ఫైళ్ళ వివరాలను ఆన్లైన్ లో నమోదు చేయాలని అన్ని ప్రభుత్వ ప్రధాన కార్యాలయాల అధికారులు, క్షేత్రస్థాయి మండల అధికారులకు సూచించారు,సీనియర్ సిటిజన్స్, భూ సంబంధిత, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, వ్యవసాయం, ఇరిగేషన్, దివ్యాంగుల పెన్షన్, వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాలు, తదితర అంశాలపై వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిష్కరించి నివేదిక సమర్పించాలన్నారు,మండల ప్రధాన కార్యాస్థానం నుండి గూగుల్ మీట్ ద్వారా సంబంధిత ఇనుగుర్తి, గార్ల, డోర్నకల్, కేసముద్రం, చిన్న గూడూరు, తహసిల్దార్లతో భూ సమస్య పరిష్కారం చేయుటకు ఆదేశాలు జారీ చేశారు,ఈ సోమవారం దంతాలపల్లి మండలం తూర్పు తండ గ్రామ పంచాయతీ కి చెందిన గుగులోతు నాగమణి తనకు చెందిన భూమిని నూతన గ్రామ పంచాయతీ కార్యాలయ భవన నిర్మాణానికి రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వగా భవన నిర్మాణానికి మంజూరి ఉత్తర్వులు ఇవ్వగా ఇప్పుడు కొత్తగా ఎన్నికైన పాలక వర్గం అట్టి భవన నిర్మాణం మరొక స్థలంలో నిర్మించుచున్నారని, ఇట్టి విషయంలో హైకోర్ట్ వారిని సంప్రదించామని, విచారణ చేసి హైకోర్టు నుండి తీర్పు వెలువడే వరకు అట్టి గ్రామ పంచాయతీ భవనానికి నిధులు మంజూరు చేయకుండా నిలుపుదల చేయమని కోరారు.డోర్నకల్ మండల కేంద్రంలోని యాదవ నగర్ కు చెందిన బొల్లం విజయ తన పేరు మీద మహబూబాబాద్ గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న తన ఇంటి పట్టా భూమిని గుర్తు తెలియని వ్యక్తులు కబ్జా చేసారని అక్రమంగా కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకొని పరిశీలించి తమ స్థలాన్ని తమకు ఇప్పించాలని కోరారు.నెల్లికుదురు మండలం శ్రీరాం నగర్ గ్రామం శివారు వెంకటాపూరు కు చెందిన బుర్ర కర్ణాకర్ తాను దివ్యాంగుడినని వికలాంగుల స్కూటి ఇప్పించగలరని కోరారు.కురవి మండల కేంద్రానికి చెందిన నిమ్మల భిక్షం తనకు ఉన్న సర్వే నెంబర్ లో గల భూమి రోడ్డు అని చూపిస్తుందని దానిని సరిచేసి వ్యవసాయ భూమిగా మార్చి పట్టా పాసు పుస్తకము ఇప్పించగలరని కోరారు.ఈ రోజు నిర్వహించిన ప్రజావాణి లో వివిధ శాఖలకు సంబంధించి ( 156 ) వచ్చిన దరఖాస్తులకు సంబందిత అధికారులకు పరిష్కారానికి ఆదేశించారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో అన్ని జిల్లాల కార్యాలయ అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, పర్యవేక్షకులు మదన్ గోపాల్, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ ఫీజులను విడుదల చేయాలని కోరుతూ టిఎల్ఎఫ్ ఆధ్వర్యంలో అందజేత

-ఫీజు బకాయలు రాకపోతే చాక్ డౌన్ చేస్తాం టిఎల్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ బాలు

**వాస్తవ తెలంగాణ** : కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 16:తెలంగాణ లెక్చరర్ల ఫోరం టిఎల్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలను విడుదల చేయాలని కోరుతూ ప్రజావాణిలో వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా టిఎల్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు



డాక్టర్ బాలు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 8 వేల కోట్ల రూపాయల ఫీజు బకాయిలు పెండింగ్లో ఉండడం వలన వివిధ కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకులు వేతనాలు సరిగా పొందక తీవ్ర ఇబ్బందులకు ఎదుర్కోవడం జరుగుతుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి పెండింగ్ ఫీజు బకాయిలను విడుదల చేసి అధ్యాపకులకు,విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.టిఆర్ఎస్ ప్రభుత్వం అనుసరించిన విధానాలనే కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తుందని, ఈ ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న గతంలో చెప్పినట్లుగా పెండింగ్ బకాయిలను విడుదల చేసి చిత్తశుద్ధిని చాటుకోవాలని అన్నారు,ఫీజు బకాయిలను విడుదల చేయకపోతే రాబోయే రోజుల్లో అధ్యాపకులు అందరం కలిసి చాక్ డౌన్ నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సురేష్,బాల్ రెడ్డి,ప్రభాకర్,మురళి,నరేష్ కుమార్,మోహన్,భాస్కర్, మహిపాల్,సయ్యద్,శ్రీనివాస్, అఖిల్,సతీష్ కుమార్,రాజేష్ అంజయ్య,నర్సింలు,దేవరాజ్ అధ్యాపక బృందం పాల్గొనడం జరిగింది.

